నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
బుధవారం 6 ఆగస్టు 2025 7 పేజీలు

# ఇక బయోమెట్రిక్...
# ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు....




- గ్రామ కార్యాలయాల్లో బయోమెట్రిక్ తప్పనిసరి
- సర్కార్ స్కూల్ టీచర్లకు ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం
- జియో కోఆర్డినేట్ ఆధారంగా లాగిన్, లాగౌట్
- డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా సమగ్ర పర్యవేక్షణ
- నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు.. సస్పెన్షన్‌కు అవకాశం

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల్లో నిర్లక్ష్య విధులు, హాజరులో అనుచితంగా ప్రవర్తిస్తున్న ఉద్యోగులపై



గట్టి చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త అడుగులు వేసింది. ముఖ్యంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులపై పర్యవేక్షణ పెంచేం దుకు బయోమెట్రిక్ హాజరు, ఫేస్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ను తెచ్చింది.

2లో

## భూభారతి దరఖాస్తులను
# త్వరితగతిన పరిష్కరించాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి
- ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన కలెక్టర్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటది వెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. మంగళ వారం ఆయన సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఆర్.ఐలు, సర్వేయర్లతో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ డిచ్పల్లి నుండి వీ.సీలో పాల్గొన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో






వచ్చిన దరఖాస్తులపై ఒక్కో మండలం వారీగా తహ సిల్దార్, ఇతర సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా (మిగతా 2లో)

# వికలాంగుల పెన్షన్ పెంపు హామీ విస్మరణ

- వికలాంగుల డిమాండ్లపై పోరుబాట
- రెండేళ్లుగా కాంగ్రెస్ సర్కార్ మొండి చేయి
- కామారెడ్డి వికలాంగుల గర్జన సభలో మందకృష్ణ మాదిగ

2లో

సూర్య కామారెడ్డి



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
# త్వరితగతిన పూర్తి చేయాలి

- అధికారులు సహకరించాలి
- జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 2లో



# ఇక బయోమెట్రిక్.. ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు ..

(మొదటి పేజీ తరువాయి)

**గ్రామ కార్యదర్శులకు బయోమెట్రిక్:**
పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని గ్రామ కార్యదర్శులపై వచ్చిన నిర్లక్ష్య ఆరోపణల నేపథ్యంలో, మంత్రి సీతక్క ఆదేశాల మేరకు త్వరలో అన్ని గ్రామ పంచాయతీల్లో బయోమెట్రిక్ మిషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఎంపీవోలు, డీపీవోల పర్యవేక్షణలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేయడం ద్వారా విధుల్లో నిర్లక్ష్యానికి చెక్ పెట్టే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సస్పెన్షన్ వంటి కఠిన చర్యలూ తీసుకోనున్నారు.

**ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ఎస్:**
ఇక ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు హాజరులో పారదర్శకత తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ రికగ్నిషన్ ఆధారిత హాజరు విధానాన్ని (ఎఫ్ఆర్ఎస్) ప్రవేశపెట్టింది. ఇప్పటికే ఈ విధానం విద్యార్థులకు అమలవుతుండగా, ఆగస్టు 1 నుంచి టీచర్లకూ పూర్తిస్థాయిలో అమలుకానుంది. ఇది మొదట ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రారంభమై, వారం రోజుల్లో అన్ని సర్కార్ బడుల్లో అమలవుతుంది.

**జియో కోఆర్డినేటెడ్ లాగిన్, లాగౌట్ విధానం:**
ఈ విధానంలో టీచర్లు ఉదయం పాఠశాలకి వచ్చినప్పుడు, సాయంత్రం తిరిగి వెళ్తున్నప్పుడు స్కూల్ ఆవరణలో నుంచే మొబైల్ ద్వారా ముఖాన్ని స్కాన్ చేసి హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. స్కూల్ ప్రాంగణం నుంచే జియో కోఆర్డినేట్ ఆధారంగా లాగిన్, లాగౌట్ చేయడం తప్పనిసరిగా చేయాల్సి ఉంటుంది.

**డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా పరిపాలన:**
ఈ వ్యవస్థను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా నడుపుతున్నారు. యాప్ ద్వారా ఎన్ని విద్యార్థులు హాజరయ్యారు, మధ్యాహ్న భోజన నిర్వహణ ఎలా జరిగింది అనే వివరాలు నేరుగా ప్రభుత్వానికి చేరేలా వ్యవస్థను రూపొందించారు. తాజాగా ఈ యాప్‌లో స్టాఫ్ సెక్షన్ చేర్చడం ద్వారా టీచర్ల హాజరు వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.

**పారదర్శకతే లక్ష్యం:**
ఈ చర్యల ద్వారా ఉద్యోగుల నిర్లక్ష్యానికి తావులేకుండా చూడడమే కాక, ప్రభుత్వ విధుల్లో పారదర్శకత, నిష్పక్షపాతత, విధేయతకు పెద్దపీట వేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించేందుకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని అధికారులు పేర్కొంటున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ త్వరగా పూర్తయ్యేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్గొండ గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు శ్యామవ్వ ఇంటి నిర్మాణ ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాగా గ్రామములో 27 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కాగా. 16 ఇండ్లకు MARKOUT ఇవ్వడం జరిగింది. 7 ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణం పూర్తయింది,8 మంది లబ్ధిదారులు వివిధ కారణములచే ఇండ్లు నిర్మించుకోవడం లేదని వ్రాత పూర్వకంగా తెలిపారు. అట్టి వారి మంజూరు ఉత్తర్వులు రద్దుకు PD, HOUSING తెలపడం జరిగింది. 6గురు లబ్ధిదారులకు I లక్ష చొప్పున జమ కావడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక మరియు మొరం కు ఎలాంటి ప్రాబ్లం లేదని మంజూరి అయిన అన్ని ఇండ్లు ప్రోగ్రెస్ లోనికి తీసుకు వచ్చి తొందరగా పూర్తి చేయిం చాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్య క్రమంలో హౌసింగ్ పీడీ, ఏఇ, తాసిల్దార్, ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు. ఆర్గొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనం పరిశీలించి మెనూ ప్రకారం చిన్నారులకు ఆహారం అందించాలని అనంతరం విద్యార్థులతో ముచ్చటించి ఆహారం తీసుకునేటప్పుడు ఖచ్చితంగా చేతులను శుభ్రం చేసుకోవాలని, ప్రతిరోజు స్కూలుకు హాజరుకావాలని సూచించారు. వనమహోత్సవ కార్యక్రమం ద్వారా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతి ఒక్క విద్యార్థి తల్లి పేరు మీద మొక్క నాటి ప్రతిరోజు నీళ్లు పోసి సంరక్షించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈఓ, తహసిల్దార్,ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు

## ఆర్మూర్ సబ్ కలెక్టర్ గా మాల్వియా బాధ్యతల స్వీకారం..

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



ఆర్మూర్ సబ్ కలెక్టర్ గా ఐఏఎస్ అధికారి అభిగ్యాన్ మాల్వియా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్మూర్ ఆర్డీవో గా కొనసాగిన రాజా గౌడ్ నుండి బాధ్యతలు తీసుకున్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ గా ఏర్పడిన నాటి నుండి ఆర్డిఓ అధికారి స్థాయిలో రెవెన్యూ కార్యక్రమాలు కొనసాగాయి. కాగా సబ్ కలెక్టర్ అధికారి పరిపాలన సౌలభ్యంగా ఆర్మూర్ రెవెన్యూ అప్డేట్ అయిన తర్వాత 2023 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి అభిగ్యాన్ మాల్వియాను సబ్ కలెక్టర్ హోదాలో ఆర్మూర్ కు నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో మంగళవారం సాయంత్రం ఆర్డీవో గా కొనసాగిన రాజా గౌడ నుండి బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఆర్మూర్ రెవెన్యూ కార్యకలాపాలు ఇకపై సబ్ కలెక్టర్ పర్యవేక్షణలో జరగనున్నాయి.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దోమకొండ బాలయ్య (46) అనే వ్యక్తి గ్రామానికి చెందిన ఏనుగు రాంరెడ్డి వ్యవసాయ బావిలో ఉన్న బోరు మోటర్ కాలిపోవడంతో మరమ్మత్తుల నిమిత్తం పైకి తీసేందుకు బావిలోకి దిగిన బాలయ్య ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. వెంటనే స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు, ఫైర్ సిబ్బంది బావిలో నుండి బాలయ్య మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం పంచనామా నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## ఈవీఎంల గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి**



సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఈవీఎం గోడౌన్ ను సందర్శించి ఈవీఎంల సెక్యూరిటీని పరిశీలించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం సాధారణ తనిఖీలో భాగంగా ఈవియం గోడౌన్ పరిశీలించి ఈవీఎంల భద్రత కోసం తీసుకున్న చర్యలను పర్యవేక్షించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్ట్రాంగ్ రూములను అలాగే సీసీ కెమెరాలు పరిశీలించారు కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, కామారెడ్డి ఆర్డిఓ వీణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**- మహమ్మద్ గౌస్**

**సూర్య బాన్సువాడ రూరల్**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరుతమవంతుపాత్ర పోషించాలని కాంగ్రెస్ యువ నాయకులు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసులబాలరాజ్ సూచనల మేరకు బాన్సువాడ పట్టణంలో పచ్చదనాన్నిపెంపొందించడానికి తన వంతు కృషి చేస్తున్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలోని 13వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన జీవన వాతావరణ కల్పించడానికి కృషి చేస్తున్నాను అన్నారు. మొక్కలు నాటటం ఒక సేవ, పక్రతి మనకిచ్చిన వరాన్ని మనం పరిరక్షించాలి, ఇది కేవలం మొక్కల పంపిణీ కార్యక్రమం కాదు, భవిష్యత్ పై పెట్టుబడిని పేర్కొన్నారు. కాలనీ ప్రజల సహకారంతో , స్థానిక యువత మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. కాలనీలోని పెద్దలు, మహిళలు, యువత ఉత్సాహంగా మొక్కలను స్వీకరించారు.

# భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)



తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓలు ప్రతిరోజు ఒక మండలాన్ని తప్పనిసరిగా సందర్శిస్తూ, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలన. జరపాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం జరుగుతున్న మండలాల తహసీల్దార్లను, జాప్యానికి గల కారణాలు ఏమిటని ప్రశ్నించారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పదేపదే చెబుతున్నప్పటికీ, అర్జీల సత్వర పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదని పలువురు తహశీల్దార్ల పని తీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఆమోదించిన దరఖాస్తులను 24 గంటల లోపు ఆర్డీఓ ఆమోదం కోసం పంపించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులతో పాటు మీ-సేవ కేంద్రాల ద్వారా ఆన్లైన్ లో వచ్చిన భూభారతి అర్జీలను కూడా వెంటదివెంట పరిష్కరించాలని అన్నారు. సాదా బైనామా కు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు అందిన వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించేందుకు వీలుగా నోటీసులు రూపొందించుకుని అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉండాలని కలెక్టర్ సూచించారు. స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకుని భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓలు, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# వికలాంగుల పెన్షన్ పెంపు హామీ విస్మరణ

**సూర్య కామారెడ్డి**

కాంగ్రెస్ సర్కారు వికలాంగులకు పెన్షన్ నెలకు 6 వేల పెంచుతామని హామీ ఇచ్చి విస్మరించిందని రెండేళ్ళ గడుస్తున్న వికలాంగులకు మొండి చేయి చూపిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విమర్శించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో వికలాంగుల ఘర్జన సభలో మందకృష్ణ మాదిగ మాట్లాడారు. ఎన్నికల ముందు వికలాంగులకు కాంగ్రెస్ సర్కార్ నెలకు 6000 రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి రెండేళ్ళు గడుస్తున్న విస్మరించిందని మొండి చేయి చూపిందని ఆరోపించారు. వికలాంగుల సమస్యలపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. వికలాంగుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని పోరుబాట తప్పదని త్వరలో హైదరాబాద్ లో మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు మందకృష్ణ మాదిగ వెల్లడించారు. ఉమ్మడి నిజాంబాద్ జిల్లా వ్యాప్తంగా వికలాంగుల మహా ధర్నాకు హాజరుకావాలని రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల వికలాంగుల పోరాటానికి మద్దతు నివ్వాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. పదేళ్లు కెసిఆర్ సర్కారు వికలాంగుల సమస్యలపై నిర్లక్ష్య ధోరణి వహించారని విమర్శించారు. వికలాంగులను వయవృద్ధులను కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వ నిధులను కాళేశ్వరం ప్రాజెక్టు తరలించి వేలకోట్ల రూపాయలు దిగమింగారని ఆరోపించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల సమస్యలపై పోరుబాట చేపడుతున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ వెల్లడించారు. కార్యక్రమంలో వికలాంగుల జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్య వంశీ, జిల్లా అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ఆయా మండలాల అధ్యక్షులు వికలాంగులు పెద్ద సంఖ్యలో కామారెడ్డి వికలాంగుల గర్జన సభలో పాల్గొన్నారు.

# ఆలీ సాగర్, గుత్ప , ఎత్తిపోతల ద్వారా నీళ్లు విడుదల చేయాలి జిల్లా కలెక్టర్ కి వినతి

**- అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య డిమాండ్**

**సూర్య ఇందూర్**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కు ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో జిల్లా వ్యాప్తంగా రైతులందరూ వరి నాట్లు వేసిసారని. కానీ వర్షాలు సకాలంలో లేనందున వేసిన వరి నాట్లు ఎండిపోతున్నాయని కాబట్టి జిల్లా అధికారులు ఆలీ సాగర్ మరియు గుత్ప ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ ఆయకట్టు క్రింద ప్రతిసారి వేసుకున్నట్లే ఈ ఖరీఫ్ సీజన్లో కూడా రైతులు వరి నాట్లు వేసుకున్నారు రైతులు వేసుకున్న పొలాలకు తగినంత వర్షాలు కురువక వాతావరణంలో వేడిగాలులు ఎండలతో పొలాలు ఆరిపోతున్నాయి అని అన్నారు.కొన్నిచోట్ల నీళ్లు లేక ఎండు ముఖం పట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు



ప్రభుత్వము ఇరిగేషన్ , రెవెన్యూ, అధికారులు ఈ లిఫ్టుల ద్వారా కిందికి ఒక్క నీరు చుక్క కూడా ఇవ్వలేదు, పైనుంచి గోదావరికి వరదలు వస్తున్నాయి . కానీ అధికార యంత్రాంగం ఏమాత్రం ఈ లిఫ్టులకు నీళ్లు ఇవ్వకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడం లేదని అన్నారు. ప్రతి సంవత్సరం జూన్ చివరిలోగా గాని జూలైలో మొదటి వారంలో గాని నీరు కిందికి విడుదల చేసి నారుమళ్ళకు నాటు వేసుకోవడానికి అవకాశం కల్పించే అధికారులు ఆగస్టు మొదటి వారం వరకు వచ్చిన నీళ్లు వదిలే విషయంలో ఎందుకు జాప్యం చేస్తున్నారు, అని భూమయ్య అన్నారు.దీనివల్ల లక్షల రూపాయలు అప్పులు చేసి రైతులు వేసుకున్న పంట పొలాలు తమ కళ్ళముందే ఎండిపోతాయేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా రైతులు వేసుకున్న పంటలు బ్రతకాలంటే ప్రభుత్వం వెంటనే అలీ సాగర్ , గుత్ప , ఎత్తిపోతల పథకాల ద్వారా నీళ్లు విడుదల చేసి ఈ ఆయకట్టు రైతుల పొలాలను కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని అఖిల భారత రైతు కూలీ సంఘం డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఈ వినతి పత్రం ఇచ్చిన కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు హగ్గ ఎర్రన్న, బోరిగాం సాయిలు, జిల్లా నాయకులు రాపాని గంగాధర్ , సాయి , తదితరులు పాల్గొన్నారు

## మోడీ పాలనలో దేశం అభివృద్ధి..

**- ఇంటింటికి బిజెపిలో పసుపు బోర్డు చైర్మన్**

**సూర్య- నవీపేట్**



భారతీయ జనతా పార్టీ మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బిజెపి మండల అధ్యక్షుడు ద్యాగ సరిన్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, స్థానిక ఎన్నికల జిల్లా కన్వీనర్ వడ్డీ మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాశ్ రెడ్డి లు పాల్గొని మంగళవారం అబ్బాపూర్(ఎం), అభంగపట్నం గ్రామాలలో గడపగడపకు బిజెపి సందేశాన్ని చేరవేస్తూ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. ఇంటింటికి వెళ్లి 11 సంవత్సరాలుగా మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు చేస్తున్న మోసాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని అధికార పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలలో బుద్ధి చెప్పి బిజెపికి అండగా నిలవాలని ప్రజలను కోరినారు. పల్లె గంగారెడ్డి మాట్లాడుతూ. గత 11 సంవత్సరా లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసింద న్నారు. తెలం గాణలో 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనను గుర్తుచేస్తూ అరాచక పాలన ను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని ఎద్దేవా చేశారు. నెరవేర్చని హామీ లు, అవినీతి విధానాలు, అసమర్థ పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానం మరియు పేదలు, అణగారిన వర్గాల పట్ల నిర్లక్ష్యం తెలంగాణలో కొనసాగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ గౌడ్, భూషణ్, పిల్లి శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, రాధ, నాగభూషణం, ఆనంద్, రామకృష్ణ, భాను శక్తి కేంద్ర ఇన్చార్జీలు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వాహణ

**సూర్య,బీర్కూర్.**




బీర్కూరు మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో మంగళ వారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 22 మంది కంటి రోగులకు పరీక్షిం చామని ముగ్గురికి ఆపరేషన్ అవసరం ఉన్నందున బోధన్ లయన్స్ క్లబ్ ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగిందని డాక్టర్ సతీష్ తెలిపారు. ప్రతి మంగళవారం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సితాలే రమేష్, లయన్ కిషోర్ పాల్గొన్నారు.

## ద్వితీయ శ్రేణి న్యాయమూర్తిని సన్మానించిన మానవ హక్కుల సహాయ సంఘం రాష్ట్ర చైర్మన్ ఎంకే సలీం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇటీవల నూతనంగా బాధ్యతలు తీసుకున్న కామారెడ్డి ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి టి, చంద్రశేఖర్ ని సన్మానించిన రాష్ట్ర మానవ హక్కుల సహాయ సంగం తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఎం కె సలీం మరియు మహిళ రాష్ట్ర చైర్మన్ షబానా బేగం, తెలంగాణ జోనల్ వక్త న్యాయవాది ఇక శ్రీనివాసరావు, మరియు ఇతర న్యాయవాదులు టి నరసింహ చారి న్యాయవాది హైకోర్టు, న్యాయవాది కే అనిత, న్యాయవాది టి.ఎన్. నారాయణ,న్యాయవాది అహ్మద్ ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి టి చంద్రశేఖర్ ని శాలువా, మెమెంటు తో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా న్యాయమూర్తి టి చంద్రశేఖర్ మాట్లాడుతూ న్యాయపరమైన సమస్యలకు వెంటనే పరిష్కారం చేస్తానని తెలియజేశారు. అలాగే మానవ హక్కుల సహాయ సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈక శ్రీనివాస్ రావు న్యాయవాది మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదులను కూడా మెజిస్ట్రేట్గా, జడ్జిలుగా, ఏపీపీలుగా శిక్షణ తరగతులు నిర్వహించి నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భార్ అసోసియేషన్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలకు సమస్యలకు పరిష్కారం కావు

**సూర్య- బిక్కనూర్**



సమస్యలు ఎంత పెద్దవైన ఆత్మహత్య పరిష్కారం కాదని సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ అన్నారు. ఆదివారం సౌత్ క్యాంపస్ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని అశ్విని మృతికి మంగళవారం క్యాంపస్ లో సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాంపస్ విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసిస్తున్నారని,కొంత పరిపక్వత కలిగిన వారని అన్నారు.అలాంటి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. అశ్విని మరణం ఆమె కుటుంబానికి తీరని లోటన్నారు.విద్యార్థులు తమకు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తేవాలన్నారు. సరైన కౌన్సెలింగ్ ఇవ్వడానికి సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.క్షణిక ఆవేశంలో ఇలాంటి నిర్ణయం తీసుకోవడం బాధాకరం అన్నారు.అన్ని వేళలా విద్యార్థులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి,హాస్టల్ వార్డెన్ లు డాక్టర్ సునీత, డాక్టర్ యాలాద్రి,అధ్యాపకులు డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ అంజయ్య, డాక్టర్ లలిత, డాక్టర్ హరిత విద్యార్థులు పాల్గొన్నారు.

## సాధ్యం కానీ హామీలతో మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**సూర్య బాన్సువాడ రూరల్**



సాధ్యం కానీ హామీలను ఇచ్చి చేతులెత్తేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం బాన్సువాడ పట్టణంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం దేశం కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసంపని చేస్తుందని అన్నారు. కార్యక్రమం లోజిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు పైడిమల్ లక్ష్మీనారాయణ, మాజీ అసెంబ్లీ కన్వీనర్ చిదరసాయిలు, మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీకట్ల రాజు, అనిల్, గంగారం, తోట శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారంపై కామారెడ్డి జిల్లా కేంద్రంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారంపై మంగళ వారం రోజున మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీశ్ రావు తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు పై పవర్ ప్రజెంటేషన్ పాయింట్ ( PPP ) ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేసే విధంగా కామారెడ్డి జిల్లా కేంద్రం లోని గంప గోవర్ధన్ పార్టీ ఆఫీస్ లో LED స్క్రీన్ పెట్టి జిల్లా ముఖ్యనాయ కులు సమక్షంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విక్షించారు.ఇట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ & మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్, జుక్కల్, ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే, జాజల సురేందర్, కామారెడ్డి BRS పార్టీ జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్, బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ జుబేర్ మరియు కామారెడ్డి జిల్లా BRS పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**సూర్య రెంజల్**



నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకై సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన గౌరజి రాజు కు 40 వేల రూపాయలు, అంజుల 24 వేల రూపాయల మంజూరైనటువంటి ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఆర్థికంగా ఆదుకునేందుకు, అనారోగ్యానికి గురై, చికిత్సకు అయినటువంటి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి,మంజూరైనటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. నిరుపేదలను ఆదుకునేందుకే ముఖ్యమంత్రి సహా య నుండి నిధులను మంజూరు చేస్తూ ఆర్థికంగా ఆదుకోవడం జరుగు తుందని అన్నారు. ఆర్థికంగా ఆదుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కృషి చేయడం హర్షనీయమని లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు ధనుంజయ్, మాజీ సర్పంచ్ జావిద్, సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, డైరెక్టర్ కుర్మే శ్రీనివాస్, నాయకులు రవి, అనిల్, సాయ గౌడ్, సాయిలు, సురేష్ ఉన్నారు.

## వాహనాల తనిఖీ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల పరిధిలోని జాతీయ రహదారిపై పోలీసులు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులు ఆర్సి, లైసెన్స్, హెల్మెట్ ,లేకుండా ప్రయాణం చేసే వారికి జరిమానాలను విధించారు. అలాగే ఎస్ఐ సంజీవ్ వాహనదారులకు రోడ్డు భద్రత సూచనలను చేశారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని తగు పత్రాలను ఉంచుకోవాలని సూచించారు.

# ఎస్ ఆర్ కళాశాల గుర్తింపు రద్దు చేయాలి

### - లైంగిక వేదింపులపై ఎస్ ఆర్ కళాశాల ఎదుట ఎబివిపి ఆందోళన

**సూర్య ఇందూర్**

ఎస్సార్ విశ్వ భారతి క్యాంపస్ లో అధ్యాపకులు విద్యార్థినిలతో అసభ్యకరంగా మాట్లాడి అసహ్యంగా ప్రవర్తిస్తున్నారు వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఇందూరు ఆధ్వర్యంలో మంగళవారం నిజామాబాద్ నగరంలోని లో ఉన్న వినాయక్ నగర్ లో ఉన్నటువంటి ఎస్సార్ ( మహిళల ) విశ్వ భారతి క్యాంపస్ కి ఏబీవీపీ నాయకులు వెళ్లి ధర్నా చేసి యాజమాన్యంపై మండిపడ్డారు ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల లక్షల ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థినిలకు కనీస రక్షణ కల్పించే లేనటువంటి స్థితిలో ఎస్సార్ యాజమాన్యం ఉండటం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థినులతో అసభ్యకరంగా మాట్లాడి



అసహ్యంగా ప్రవర్తిస్తున్న లెక్చరర్స్ గణేష్ అలాగే కెమిస్ట్రీ లెక్చరర్ వేణుగోపాల్ ఇలాంటి అధ్యాపకుల నుండి విద్యార్థినిలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు.క్యాంపస్ లో విద్యార్థినులపై లైంగిక వేదింపులు జరుగుతున్నప్పటికీ ఆ లెక్చరర్ ని తీసివేయకుండా ఇప్పటివరకు క్యాంపస్ లో ఉంచుకోవడం సరైన పద్ధతి కాదు అన్నారు. విద్యార్థినులను ఏం చేసినా కూడా మీరు ఉపాధ్యాయులకు సపోర్ట్ చేస్తారా ఇలా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే ఏబీవీపీ ఊరుకోదు అని ఎస్సార్ విశ్వ భారతి కళాశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలి అనే ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు.వెంటనే మహిళల రక్షణ విషయంలో పై అధికారులు డి ఐ ఈ ఓ స్పందించి ఎస్సార్ విశ్వ భారతి కళాశాల గుర్తింపును రద్దు చేయాలి అలాగే ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న అధ్యాపకుల పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి ఈ విధంగా మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఏబీవీపీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వంజరి బాలకృష్ణ, విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ ధామ సునీల్, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గాదాస్,ప్రేమ్,పవర్ సిద్ధు,మున్నా,యోగేష్, ఆర్యన్, అమర్నాథ్, రంజిత్,అంజిత్,దినేష్, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి

### - జాతీయ పసుపు బోర్డు చైర్మన్

**సూర్య రెంజల్**



గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి జరగటానికి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని నీలా లో హనుమాన్ వ్యాయామశాల మరియు ఎంఆర్పిఎస్ కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణాలకు,రెంజల్ లోని హనుమాన్ ఆలయం వద్ద కమిటీ హాల్ కొరకు,దూపల్లి లోని హనుమాన్ ఆలయం వద్ద కమిటీ హాల్ కొరకు మంజూరైన ఎంపీ నిధుల 14 లక్షల రూపాయలతో చేపట్టే వాటికి గ్రామాలలో భూమి పూజను బిజెపి మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపించేందుకే కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తూ గ్రామాల అభివృద్ధికి తోడ్పా టు అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కానీ గ్రామాలను అభివృద్ధి చేయటంలో నిర్లక్ష్యంగా చేస్తుందన్నారు. గతంలో కూడా ఎంపీ నిధుల నుండి మండలానికి పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం నీలా గ్రామంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడ పాటి ప్రకాష్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపా ధ్యక్షుడు మేక సంతోష్, మాజీ ఎంపీపీ లోలపు రజిని, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బిజెపి ప్రధాన కార్యదర్శులు రాజు, ప్రసాద్, ఉపాధ్యక్షులు చుంచుల ప్రసాద్, బిజెపి మండల నాయకులు రాజు, ఓడ్డెన్న, లక్ష్మణ్, బోడ పోశెట్టి, కిషోర్, రాజు, నాగభూషణం,రవి,శివ, రంజిత్, సాయి బాబా, అంజయ్య, పోచయ్య, ఆలయ కమిటీ సభ్యులు, శక్తి కేంద్రాల ఇన్చార్జిలు, బూత్ ఆధ్యక్షులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గ్రంథాలయ సిబ్బందికి త్వరలో బయోమెట్రిక్ విధానం

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి

**సూర్య రెంజల్**



జిల్లాలోని గ్రంథాలయ సిబ్బందికి త్వరలో బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్నటువంటి గ్రంథాలయ నిర్మాణ పనులను చైర్మన్ పరిశీలించారు. అద్దె భవన్లో కొనసాగుతున్న గ్రంథాలయంలో రికార్డులను పరిశీలించారు. నూతన భవన నిర్మాణ పనులను మరింత వేగం చేసి త్వరలో పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. గ్రంథాలయంలో విద్యార్థుల సౌకర్యార్థం మేరకు నూతన పుస్తకాలను కూడా అందించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఆయన వెంట లైబ్రరీ ఇంచార్జ్ సంపత్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, డైరెక్టర్ కుర్మే శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సాయిబాబా గౌడ్, జావిద్,రవి,అనిల్,సాయ గౌడ్, సాయిలు, షబ్బీర్, సురేష్ తదితరులు ఉన్నారు.

## తల్లిపాల వారోత్సవాలపై అవగాహన

**సూర్య- నవీపేట్**



ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మహిళ శిశు సంక్షేమ శాఖ అభంగపట్నం సెక్టర్ పరిధిలో గల కోస్లి గ్రామపంచాయతీలో మంగళవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గర్భిణీ మహిళలకు శ్రీమంతాలు నిర్వహించి, చిన్నపిల్లలకు అన్నప్రాసన చేయించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ. పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని సూచించారు. ఈ పాలు శిశువుకు దివ్యౌషధంగా పనిచేస్తాయని తెలిపారు. ఈ పాలతో పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి మెరుగవుతుందని, పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా అందించాలని పిల్లల తల్లులకు సూచించారు. మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్ మాట్లాడుతూ. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలని అన్నారు. పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, మహిళా సమాఖ్య సభ్యులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ రూరల్ నియోజకవర్గ సమీక్షా సమావేశం

**సూర్య ఇందూర్**




నిజామాబాద్ నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం బహుజన సమాజ్ పార్టీ రూరల్ నియోజకవర్గం సమీక్ష సమావేశం రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నీరడి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ నీరాడి లక్ష్మణ్ మాట్లాడుతూ... రూరల్ నియోజకవర్గం పరిధిలో బి.ఎస్.పి పార్టీని బలోపేతం చేసి అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగానే మోపాల్,ఇందాల్ వాయి, నిజామాబాద్ రూరల్ లో పార్టీని బలోపేతం చేయడానికి సెక్టార్,బూత్ కమిటీలను వేసి, నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసి పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. అదేవిధంగా వారం పది రోజులలో మండల కమిటీలు సైతం పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ నియోజకవర్గం అధ్యక్షులు పోతే ప్రవీణ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సంపత్,మండల అధ్యక్షులు అనిల్, లింగల్వాయి మండల అధ్యక్షులు ప్రసాద్,డిచ్పల్లి మండల అధ్యక్షులు హర్ష, రూరల్ మండలం ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, నియోజకవర్గ కార్యదర్శి ప్రభుదాస్, బి.ఎస్.పి సీనియర్ నాయకులు ఎడ్ల రాములు,బీఎస్పీ నాయకులు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రాంగణాన్ని శుభ్రపరచండి

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోని చెక్కి తలాబ్ గల్లిలో (28 వార్డ్) వందేళ్ళ చరిత్ర కలిగిన కట్ట పోచమ్మ ఆలయం ఉంది. గుడి ప్రాంగణంలో పిచ్చి మొక్కలు పెరగడం, గుడికి వెళ్లే ప్రాంగణంలో మల, మూత్ర విసర్జన చేయడం వలన భక్తులకు ఇబ్బందికరంగా ఉంటుంది. గతంలో ఉన్న ము న్సిపల్ కమిషనర్కి కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కానీ ఎలాంటి స్పందన రాలేదు. గ్రామం లో ఏ వివాహం జరిగిన అమ్మవారికి బట్టలు ఎక్కించడం జరుగుతుంది. అలాంటి పవిత్రమైన అమ్మవారి ఆలయ ప్రాం గణంలో ఇలాంటి అసభ్యక రమైన కార్యక్రమాలు జరగడం చాలా బాధాకరం. భక్తులకు కూడా చాలా ఇబ్బందిగా ఉంటుంది. కావున వీటిపై అధికా రులు దృష్టి పెట్టి అమ్మవారి ప్రాంగణాన్ని శుభ్రపరచాలని కాలనీవాసులు కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు, 28వ వార్డు ఇం చార్జ్ ఎనుగంటి గౌతమ్ గౌడ్, 28వ వార్డు కాలనీవాసులు ప్రీతం, బూత్ అధ్యక్షుడు బిల్లా విజయ్, గంగ సాగర్, బివిఎస్ బోధన్ పట్టణ అదక్షుడు కస్ప లింగం, శ్రీకాంత్, కిరణ్, బూత్ అధ్యక్షుడు వెంకటేష్, దీపక్, కళ్యాణ్, ప్రసాద్, ఆకాష్, వినోద్, ఆకాష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఏపీఎం కు ఘనంగా సన్మానం

**సూర్య,బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని ఐకెపి ఎపిఎం గంగాధర్ యాదవ్ కు సిబ్బంది ఘనంగా సన్మానం నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ సాధారణ బదిలీల్లో భాగంగా మొస్రా మండలానికి బదిలీపై వెళ్లడం జరిగిందని, 10 సంవత్సరాల నుండి బీర్కూరు మండలంలో బాధ్యతలు నిర్వహించానని, ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ కార్యాలయ సిబ్బంది సహకారంతో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన ఏపీఎం శిరీష, మహిళ సమాఖ్య అధ్యక్షురాలు సుభద్ర, సీసీలు మహేందర్, నాగలక్ష్మి, అకౌంటెంట్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐడిబిఐ బ్యాంకు విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న బ్యాంకు సిబ్బందికి అభినందనీయం

### - విద్యాశాఖ అధికారి రాజు
### - పాఠశాల కు డెస్క్ బెంచీలు కంప్యూటర్లు వితరణ

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల ఎస్సీ వాడ ఉన్నత పాఠశా లలో మంగళ వారం నాడు పాఠశాల విద్యార్థులకు ఐడిబిఐ బ్యాంక్ కామారెడ్డి శాఖ సి ఎస్ ఆర్ నిధులనుండి డెస్క్ బెంచీలు, కంప్యూటర్ మరియు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు బల్లలు, ఫ్యాన్లు అందజేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు మాట్లా డుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థు ల విద్యాభివృద్ధికై కృషిచేస్తున్న ఐడిబిఐ బ్యాంకు సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ఐడిబిఐ హైదరాబాద్ రీజనల్ హెడ్ వెంకటేష్ మాట్లాడు తూ, విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్లయ్య, ఐడిబిఐ ఏజీఎం శ్రీధర్, స్థానిక ఐడిబిఐ బ్యాంకు మేనేజర్ రాజు, సహాయ మేనేజర్ ప్రవీ ణ్, స్థానిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు రవీందర్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు రమణారెడ్డి, రెండు పాఠశాలల ఉపా ధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవం

## - జిజిహెచ్ ఆస్పత్రి సూపరిండెంట్

**సూర్య కామారెడ్డి**

ప్రపంచ తల్లిపాలుల వారోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అడిషనల్ డీఎంఈ జిజిహెచ్ సూపర్డెంట్ వెంకటేశ్వర్ పెరుగు ఆధ్వర్యంలో, పిల్లల విభాగాధిపతి డా. శ్రీనివాస్ కళ్యాణి , ప్రసూతి మరియు స్త్రీరోగ విభాగాధిపతి డా. విజయకృష్ణ, సమన్వయంతో, ఇతర విభాగాల మద్దతుతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసూతి తల్లులు మరియు వారి బంధువులకు తల్లిపాలుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించబడింది. అడిషనల్ డీఎంఈ జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వర్ పెరుగు, డా. వాల్యా (ప్రిన్సిపాల్)పలు సూచనలు సలహాలు చేశారు. పుట్టిన వెంటనే తల్లిపాలను ప్రారంభించడం, మొదటి ఆరు నెలలపాటు ఎక్స్‌క్లూజివ్ తల్లిపాలు ఇవ్వడం వల్ల శిశువుల ఆరోగ్యానికి, తల్లుల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. తల్లిపాలు శిశువుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించడమే కాక, మానసిక అభివృద్ధి, ఐక్యూలో అభివృద్ధికీ తోడ్పడతాయని ఆయన తెలిపారు. అలాగే, కవలలు పుట్టిన తల్లి తల్లిపాలే ఇవ్వడం అనుసరించడాన్ని అభినందనీ





యంగా పేర్కొంటూ, ఆమెకు సహకరించిన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమని తెలిపారు.

**తల్లిపాలుల ప్రాముఖ్యతపై ముఖ్యాంశాలు:**

– పుట్టిన వెంటనే తల్లిపాలను ప్రారంభించడం
– శిశువుకు సమగ్ర పోషణ అందించడం
– తల్లి–శిశువు మధ్య భావోద్వేగ బంధం బలపడటం
– తల్లులకు బ్రెస్ట్ మరియు ఓవేరియన్ క్యాన్సర్ రాకుండా నివారణ తగ్గించడంలో తల్లిపాలుల పాత్ర కీలకం డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బందితోపాటు ఆర్ఎంఓ యాదగిరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**కార్యక్రమ విశేషాలు:**

– డా. శిరీష గారు తల్లిపాలుల ప్రాముఖ్యతపై ఆడియో–విజువల్ ప్రెజెంటేషన్ ఇచ్చి, తల్లుల అవగాహన పెంపొందించే విధంగా ప్రత్యేక గేయం పాడారు.
– తల్లులకు పండ్ల పంపిణీ కార్యక్రమంను Addl DME & Superintendent Dr. వెంకటేశ్వర్ పెరుగు గారు, విభాగాధిపతులు (HODs), డమరియు ఇతర వైద్య సిబ్బంది గౌరవంగా నిర్వహించారు.
– దీపప్రజ్వలనం కార్యక్రమంను విభాగాధిపతుల సమక్షంలో Addl DME & Superintendent Dr. వెంకటేశ్వర్ పెరుగు గారు ప్రారంభించారు.
– తల్లిపాలుల ప్రాధాన్యతను ప్రతిబింబించే పోస్టర్లు విడుదల చేయబడ్డాయి.

**ప్రతిజ్ఞ కార్యక్రమం:**

పిల్లల విభాగాధిపతి Dr. శ్రీనివాస్ కళ్యాణి గారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది తల్లిపాలుల ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ చేశారు. వైద్యులు, నర్సులు, ప్యారామెడికల్ మరియు సపోర్టింగ్ సిబ్బంది కలిసి:

– శిశువు పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు ప్రారంభించాలి
– మొదటి 6 నెలలపాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి
– బాటిల్ ఫీడింగ్ మరియు ఫార్ములా పాలను నివారించాలి అనే అంశాలపై ప్రతిజ్ఞ చేశారు.

**తల్లిపాలు గదుల ప్రారంభోత్సవం:**

తల్లులకు గోప్యతతో, సౌకర్యవంతంగా తల్లిపాలు ఇవ్వేందుకు ఆసుపత్రి 1వ మరియు 2వ అంతస్తుల్లో రెండు ప్రత్యేక తల్లిపాలు గదులు (Breastfeedingj Rooms) ఏర్పాటు చేయబడ్డాయి. ఈ గదులను Addl DME & Superintendent Dr. వెంకటేశ్వర్ పెరుగు గారు అధికారికంగా ప్రారంభించారు

## దొంగలు రాకుండా - గస్తీ బృందాల కాపలా

**సూర్య మోపాల్**

మోపాల్ మండలములోని కులాస్ పూర్లో గత నెల 23న ఒకే రోజు రాత్రి 11ఇళ్లలో దొంగతనం జరగడంతో ప్రజలు చీకటి పడగానే భయం భయంగా గడుపుతున్నారు. ప్రజల భయాలను దూరం చేసేందుకు వీడీసి ఓ ఆలోచన చేసింది. గ్రామంలో 26మంది కుల పెద్దలు ఉండగా కులానికి ఇద్దరి చొప్పున నిత్యం గస్తీ కయాలని నిర్ణయించారు. రాత్రి 10గంటల నుంచి తెల్లవారు జామున 4గంటలవరకు గ్రామాన్ని గస్తీ బృందాలు కాపలా కాయాలి. ఆ సమయంలో కొత్త వారు తరసపడితే ఫలానా వారి ఇంటికి వచ్చామని చెబితే వారిని నేరుగా సదరు ఇంటికి తీసుకెళ్లి నిర్ధారణ చేసుకుంటున్నారు. కాపలా కాసే వారు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన పుస్తకంలో సంతకం చేయాల్సి ఉంటుంది. ప్రజల రక్షణ కోసం పోలీసులు సైతం రాత్రి వేళ రెండు సార్లు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.

## ఖరీఫ్ పంటల సాగు కోసం నేడు పోచారం ప్రాజెక్టు నీటి విడుదల

**- నీటి విడుదలకు హాజరవుతున్న జిల్లా ఎస్సీ మల్లేష్**

**సూర్య ,నాగిరెడ్డిపేట్**



ప్రస్తుత ఖరీఫ్ పంటల సాగు కోసం పోచారం ప్రాజెక్టు నీటిని బుధవారం విడుదల చేస్తున్నట్టు ఎల్లారెడ్డి నీటి పారుదల శాఖ డీ ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. పోచారం ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు 1.820 టీఎంసీలు కాగా , ప్రస్తుతం ప్రాజె క్టులో 17 అడుగులు 1.244 టీఎంసీల నిరు నిల్వ ఉంది. ప్రాజెక్టులో 17 అడుగుల నీరు నిలువ ఉండడంతో నీటిపారుదల శాఖ అధికారులు ప్రస్తుత ఖరీఫ్ పంటల సాగు కోసం ఆయకట్టు భూముల రైతులకు ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్టు డీఈ తెలిపారు. ఈ నీటి విడుదల కార్యక్రమానికి జిల్లా నీటిపారుదల శాఖ ఎస్సీ మల్లేష్ హాజరవు తున్నట్టు ఆయన తెలిపారు. కార్యకర్త రైతులు నీటిని పొదుపుగా వాడుకో వాలని ఆయన సూచించారు. నీటి విడుదల కార్యక్రమానికి ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు హాజరుకావాలని ఆయన కోరారు.

## వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవం

**సూర్య రాజంపేట**



రాజంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్ స్వయంగా చెట్లను నాటి ప్రకృతి పరిరక్షణకు ప్రతి బద్ధతను వ్యక్తం చేశారు. . వన మహోత్సవం ద్వారా పర్యావరణ సంర క్షణపై అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహ కులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో హరితవనం పెంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు మల్లగారి బాలయ్య, సుధాకర్ రెడ్డి, సాయిబాబా, బస్వాయా, సునీత శ్రీనివాస్. నరసవ్వ, సీఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**- మహమ్మద్ గౌస్**

**సూర్య బాన్సువాడ రూరల్.**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరుతమవంతుపాత్ర పోషించాలని కాంగ్రెస్ యువ నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసులబాలరాజ్ సూచనల మేరకు బాన్సువాడ పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించడానికి తన వంతు కృషి చేస్తున్నారు. మంగళవారం బాన్సు వాడ పట్టణంలోని 13వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన జీవన వాతావరణ కల్పించడానికి కృషి చేస్తున్నాను అన్నారు. మొక్కలు నాటటం ఒక సేవ, పకృతి మనకిచ్చిన వరాన్ని మనం పరిరక్షించాలి, ఇది కేవలం మొక్కల పంపిణీ కార్యక్రమం కాదు, భవిష్యత్ పై పెట్టుబడిని పేర్కొన్నారు. కాలనీ ప్రజల సహకారంతో , స్థానిక యువత మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. కాలనీలోనీ పెద్దలు, మహిళలు, యువత ఉత్సాహంగా మొక్కలను స్వీకరించారు.

### ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ

## ఆగస్టు నెల సమిక్ష సమావేశం

**సూర్య ఇందూర్**



ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతి నెల నిర్వహించే సమీక్ష సమావేశం నేడు వారి కార్యాలయంలో అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు ప్రధాన కార్యదర్శి వాలా బాలకిషన్ సమక్షంలో నిర్వహించారు తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు గురించి కార్యవర్గానికి తెలియపరిచారు అనంతరం పలు కార్యక్రమాలకి సంబంధించి కార్యవర్గం పలు సుచనలు సలహాలు అందించారు తమ సంస్థ సేవ కార్యక్రమాల్లో ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జయదేవ్ వ్యాస్,ఉపాధ్యక్షులు సుజాత సుర్యరాజ్, గౌరవ సలహాదారులు పట్టేవార్ శ్రీనివాస్, ఈ.సి మెంబర్స్ మద్ది గంగాధర్, యం.వి సుజాత రెడ్డి, ఐలేని సంతోష్ రెడ్డి, మరియు పుష్పవతి తదితరులు పాల్గొన్నారు

## వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి శ్రావణమాసం రెండవ మంగళ వారం సందర్భం గా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన పూజాల అనంతరం, ఆర్యవైశ్య సోదరీమణులు మహిళలకు పసుపు బొట్ల తీరొక్క పూలతో పుష్పాలంకరణ, లలితా సహస్రనామాలు,కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఆర్యవైశ్య సోదరులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మాత్రలను పకడ్బందీగా పంపిణీ చేయాలి

**సూర్య- బిక్కనూర్**



నట్టల నివారణ మాత్రల పంపిణీ కార్య క్రమాన్ని పకడ్బందీగా నిర్వ హించాలని, మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభు త్వ ఆసుపత్రి లో ఆశా డే నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 19 సంవత్సరాల లోపు వారిని గుర్తించి ఈనెల 11వ తేదీ నట్టల నివారణ మా త్రలు వేయా లని వివరించారు. నట్టల వలన పిల్లలలో రక్తహీనత ఏర్పడు తుందని, దానిని అధిగమించేందుకు ఆల్బెండైజల్ మాత్రలను వేయడం జ రుగుతుం దని, అన్ని అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల లో, కళాశాలలో పంపిణీ చేసి విద్యార్థులు మాత్రాలను వేసుకునే విధంగా చూడాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, సూపర్వై జర్లు రాజమణి, సువర్ణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇద్దరికీ నాలుగు రోజుల జైలు

**సూర్య - నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనలు నడుపుతు పట్టుబడిన జన్నేపల్లి గ్రామానికి చెందిన ఆచారి ప్రశాంత్ (25) మహారాష్ట్రలోని నాందేడ్ కు చెందిన మహేష్ గోవింద్ రావు లను మంగళవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం ఒక్కొక్కరికి 4 రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వినయ్ కుమార్ మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఎల్లారెడ్డి ఏ యం సి అభివృద్ధికి రూ.2.34 కోట్లు

**- ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషికి ఫలితం - మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి..!**

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ లో మంగళవారం సాయంత్రం మార్కెట్ కమిటీ సభ్యులతో సమావేశము ఏర్పాటు చేసి చైర్పర్సన్ రజిత వెంకట రామిరెడ్డి మాట్లాడారు ఈ సమావేశం లో చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ కమిటీకి ఎమ్మెల్యే మదన్మోహన్ కృషితో 2.34 కొత్త మార్కెట్ కార్యాలయం నిర్మాణం కొరకు 86.80 లక్షలు. 10 షాపులు నిర్మాణం కొరకు 83.80 లక్షలు.మార్కెట్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం కొరకు 18.80 లక్షలు. మరుగుదొడ్లు నిర్మాణం కొరకు 13.00 లక్షలు. 100 మెట్రిక్ టన్నుల ఎలక్ట్రానిక్ వెయింగ్ బ్రిడ్జ్ నిర్మాణం కొరకు 32.50 లక్షలు. నిర్మించబోతున్నారు. ఈ అభివృద్ధి పనులు మార్కెట్ను




ఆధునీకరించే దిశగా కీలక మైలురాయిగా నిలవనున్నాయి.గత 30 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ లో తగిన సదుపాయాల్లేక రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ అంశాన్ని గమనించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ , రైతుల సూచనలతో స్పందించి నాగిరెడ్డిపేట, లింగంపేట, ఎల్లారెడ్డి మండలాల రైతుల అవసరాలను ప్రస్తుత ఏఎంసి చైర్ ర్సన్ రజిత వెంకటరెడ్డి గారిని నివేదిక అందించాలని ఆదేశించారు. వారు అందించిన నివేదికను ఎమ్మెల్యే స్వయంగా ప్రభుత్వానికి నివేదించారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో మాట్లాడి సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ నిధుల మంజూరుకు కృషి చేశారు. రైతుల భవిష్యత్తును మెరుగుపరచాలనే సంకల్పంతో పనిచేస్తున్న మదన్ మోహన్ గారికి, స్థానిక రైతులు కృతజ్ఞతలు తెలియజేస్తూ నాగిరెడ్డిపేట, లింగంపేట, ఎల్లారెడ్డి మండల రైతులు మదన్ మోహన్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధితో రైతులకు మెరైన సదుపాయాలు, సౌకర్యాలు అందనున్నాయి. అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం పాల్గొన్నారు.

# అబాసుపాలవుతున్న అంగన్వాడి కేంద్రాలు

**- అధికారుల పర్యవేక్షణ కరువు**

**సూర్య, వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని అంగన్వాడీల కేంద్రాలపై పర్యవేక్షణ కరువడంతో నిర్వహణ లో లోపాలు తలెత్తుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామానికి ఒక అంగన్వాడి కేంద్రం మేజర్ గ్రామ పంచాయతీలకు రెండు అంగన్వాడి కేంద్రాలు కొనసాగుతున్నాయి. అయితే ఒక్కోచోట ఒక్కోర కమైన సమస్యతో సతమాతమవుతున్న అంగన్వాడీలు పర్యవేక్షణ కరువై ఇబ్బందుల పాలవుతున్నాయి. కొన్ని గ్రామాల్లో అంగన్వాడి కార్యకర్తకు ఆయాలు లేకపోవడంతో పిల్లలకు సరైన పోషణ ఆహారాన్ని అందించడానికి నాన ఇబ్బందులు పడుతున్నట్లుగా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అంతే కాకుండా కొన్ని గ్రామాలు మినహా కొన్ని గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల్లో కార్యకర్తలు సరైన దృష్టి సారించకపోవడం సమయపాలన పాటించకపోవడం అనేది జరుగుతుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి . అయితే అంగన్వాడి




కేంద్రాల నిర్వహణను స్థానిక సూపర్వైజర్ పర్యవేక్షించి లోటుపాట్లను సరిచేస్తూ సరైన సూచనలను ఇస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది .అయితే సూపర్వైజర్ పర్యవేక్షణ అంతంత మాత్రమే ఉండడంతో అంగన్వాడి కేంద్రాలు నిర్వహణలో వెనుకబడుతున్నాయని ప్రజల అభిప్రాయపడుతున్నారు. రోజు వారీగా అంగన్వాడీలో ఉన్న పిల్లలకు సరైన పోష కాహారాలను గుడ్లను అందించాల్సిన అవసరం ఉన్నప్పటికిని కొన్ని సమయాల్లో అందించకపో వడంతో పిల్లలు కొద్ది మేర ఇబ్బందులు పడుతు న్నారు. ఒకపక్క గర్భిణీ స్త్రీలకు పోషకాహారాలను అందించడానికి పంపుతున్న సరుకులు నాణ్యత లోపం గా ఉండ దంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. అయితే కొన్ని గ్రామాల లో అంగన్వాడి కేంద్రాలను మండల పంచాయతీ అధికారి పర్యవేక్షణ చేసి అక్కడున్న సమస్యలను వెలికి తీసే ప్రయత్నం చేసినప్పటికీ ప్రయత్నం నీరుగారిపోయింది. కొన్ని గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలు ఏదో తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నా యి. అయితే సంబంధిత పై అధికారులు దీనిపై దృష్టి సారించి అంగన్వాడి కేంద్రాలను సరైన మార్గంలో ఉంచినట్లయితే మంచి ఫలితాలు సాధి ంచవచ్చు అని అంటున్నారు పుట్టిన ప్రతి బిడ్డ అంగన్వాడీ లో మొదటి అక్షరాన్ని దిద్దుతూ తన చదువుకు బీజం వేసుకొనే కేంద్రమని దీనిని సం బంధిత అధికారులు పర్యవేక్షణలు చేస్తూ సరైన మార్గాన నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## వాహనాలతో ఓవర్ టేకింగ్ చేసి ప్రాణాలను కోల్పోవద్దు

**- ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ**

**సూర్య, రెంజల్**



వాహనాలతో ఓవర్ టేకింగ్ చేసి ప్రాణాలను కోల్పోవద్దని, ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ సూచించారు. రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థులకు మంగళవారం ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ ఫిరోజ్ హైదర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రోడ్డుపై ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించినట్లయితే ప్రమాదాలు జరగకుండా ఉంటాయన్నారు. ముఖ్యంగా వేగ పరిమితి పాటించాలి, హెల్మెట్లు, సీట్లు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. లైసెన్సు, ఇన్సూరెన్స్ మరియు ఇతర డాక్యుమెంట్లు ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలను నడపవద్దని, ఓవర్ టేకింగ్ చేసి వాహనాల నడపవద్దని, మొబైల్ ఫోన్లను నడిపే సమయంలో వాడరాదన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధన ఉల్లంఘించినట్లయితే జరిమానాతో పాటు కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని-విద్యార్థుల పాల్గొన్నారు.

## చిన్నపిల్లల నుండి 18 సంవత్సరాల లోపు ఉన్న యువతి

**- యువకులుకు ఈ ఫిజియోథెరపీ ఉచితంగా నిర్వహిస్తాం**

**- ఐ ఈ అర్ పి ద్యాగలి వెంకటేశం...!**

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి భవిత సెంటర్ లో సోమవారం ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించినట్లు ఐ ఈ ఆర్ పి ద్యాగలి వెంక టేష్ తెలిపారు మంగళ వారం సూర్య మేజర్ న్యూస్ తో ఆయన మాట్లాడుతూ



ఫిజియోథెరపీ, క్యాంపు కు 7గురు పిల్లలకు ఫిజియోథెరపీ సేవలను అందించామని తెలిపారు, భవిత సెంటర్లో నిర్వహిస్తున్న ఫిజియోథెరపిస్ట్ ద్వారా దివ్యాంగ పిల్లలలో ఎదుగు దల వుంటుందని అన్నారు, అనంతరం తల్లిదండ్రులతో మాట్లాడుతూ భవిత సెంటర్ లో ఒక్క సంవత్సరం నుండి 18 సంవత్సరాల వరకు పిల్లలకు పెద్దలకు ప్రతి సోమవారం , గురువారం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపును భవిత సెంటర్లో నిర్వహిస్తారని తెలిపారు సమగ్ర శిక్ష కామారెడ్డి జిల్లా ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ సేవలను సద్వినియోగం చేసు కోవాలని సూచించినారు.7 మంది శారీరక దివ్యాంగులకు మంగళ వారం ఫిజియోథెరపీ చేయడం జరిగిందనీ తెలిపారు. ఎల్లారెడ్డిలో మండల పరిషత్ కార్యాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన భవిత సెంటర్లో ప్రతి సోమవారం చిన్నపిల్లల నుండి 18 సంవత్సరాల యువతి యువకులకు ఫిజియోథెరపీ నిర్వహిస్తారని ఎవరైనా చుట్టు పక్కల ఉన్న గ్రామాల్లో ఉన్న అంగవైకల్యం కలిగిన వారిని ఈ భవిత సెంటర్ తీసుకువచ్చి ఉచితంగా ఫిజియోథెరపీ చేసుకోవాలని ఈ సంద ర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్ . ఐ ఈ అర్ పి , ద్యాగలి వెంకటేశం సి జి వి శ్రీమతి పద్మ దివ్యంగా పిల్లలు పాల్గొన్నారు

## ఆరోగ్య మహిళా కార్యక్రమం

**సూర్య, రాజంపేట**

రాజంపేట పీహెచ్సీ పరిధిలో మంగళవారం డాక్టర్ విజయ మహా లక్ష్మి ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 65 మంది మహిళలు తమ అనారోగ్య సమస్యలను



వెల్లడించగా, అవసరమైన రక్త పరీక్షలు చేశారు. 37 మంది మహిళలకు ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించామని మెడికల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపెర్వైసర్స్ మొహమ్మద్ మంజూర్, గంగమణి, స్టాఫ్ నర్స్ సుమలత, సంతోష్ ల్యాబ్ టెక్నిషన్, ఎ ఎన్ ఎం జ్యోతి, చంద్రకళ, రజిత, వినోద, చందబిబి, మంజుల, నాగలక్ష్మి. ఆశలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**సూర్య, రాజంపేట**

కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాజంపేట మండలంలోని ఆర్గొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి, నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 27 ఇండ్లలో 7 బేస్మెంట్ దశలో ఉండగా, 8 లబ్ధిదారులు నిర్మాణం మొదలు



పెట్టలేదు. 6 మందికి 1 లక్ష చొప్పున జమ అయింది తెలిపారు అనంతరం. మధ్యాహ్న భోజన పరిశీలన. వనమహోత్సవం.ఆర్గొండ మం డల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు శుభ్రతపై అవగాహన కల్పించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి విద్యార్థి తల్లి పేరుపై మొక్క నాటి సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈవో రాజు, ఎంఈఓ, పూర్ణచంద్రావు. ఎంపీడీవో బాలకృష్ణ. పాల్గొన్నారు.

## చిన్న మల్లారెడ్డి లో ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య, కామారెడ్డి**

కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామంలోమంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కామారెడ్డి మండలం చిన్న మల్లా రెడ్డి గ్రామ సమీపంలో ప్రధాన రహదారి పక్కన చెత్త కనపడంతో తన



వాహనం ఆపి చెత్తను పరిశీలించి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ చెత్తను వేస్తున్నారని దీంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని వెంటనే చెత్తను తొలగించి పరిసరాలను పరిసరాలను అపరిశుభ్రం చేసే చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని మండల్ ఎంపీడీవో ఎఫ్సిబా రాణి ని, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

## మందకృష్ణ మాదిగ సభకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య, నాగిరెడ్డిపేట్,**

కామారెడ్డి లో మంగళవారం నిర్వహించే వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభ కు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక



అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షులు తొంట సాయిలు మాదిగ ఆధ్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కామారెడ్డి కి పెద్ద ఎత్తున బయలు దేరారు. ఈ కార్యక్రమంలో,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కర్రె బాగానే దావీద్, కుంతల రాజు, ప్రధాన కార్యదర్శి రంగీరి సాయిలు, కర్రెల పెంటయ్య, మిద్దింటి సామెల్, అశ్వినపల్లి సామయ్య, మాస గల్ల ఉషయ్య, గంపల వీరవ, బాసాడి లక్ష్మమ్మ, ఎనుగండ్ల ఎంకవ్వ, తొనిగండ్ల దుర్గేష్, గూడాల సాయిలు, గడ్డం నారాయణ, గంపల అరవింద్, చల్లపల్లి రాములు, గౌరీ రాజవ్వ, బాసాడి లక్ష్మయ్య, మన్నె కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కుర్నాపల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**- ఫాగింగ్ చేయించడంలో నిర్లక్ష్యం వహించిన కార్యదర్శిపై ఆగ్రహం - ఫ్రై డే - డ్రై డే పక్కాగా అమలు కావాలని ఆదేశం**

**- ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిపై ఆరా**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎడపల్లి మండలం కుర్నాపల్లి గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు జరిపారు. స్థానికంగా గల పల్లె దవాఖానాను, సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను సందర్శించారు. ముందుగా పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరును పరిశీలించారు. సిబ్బంది హాజరు, అవుట్ పేషంట్ల రిజిస్టర్లను తనిఖీ చేశారు. టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ అమలుతో పాటు సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. గ్రామంలో ఇతర ప్రాంతం నుండి వచ్చిన ఒకరికి డెంగ్యూ వచ్చిందని ఆరోగ్య కార్యకర్త శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో దోమల నియంత్రణ కోసం చేపడుతున్న చర్యల గురించి సమీక్షించిన సందర్భంగా, స్ప్రే, ఫాగింగ్ చేయించడం లేదని వెల్లడి కావడంతో గ్రామ కార్యదర్శి సురేష్ పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన నెలన్నర రోజుల నుండి పదేపదే చెబుతున్నప్పటికీ, ఇంతవరకు స్ప్రే ఎందుకు చేయించలేదని నిలదీశారు. అక్కడినుండే జిల్లా పంచాయతీ అధికారికి ఫోన్ చేసి, అన్ని జీ.పీలలో పక్కాగా ఫాగింగ్ జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కో గ్రామం వారీగా పరిశీలన జరిపించి, నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా అన్ని నివాస ప్రదేశాలలో ఫాగింగ్ చేయించాలని, ఫ్రైడే - డ్రైడే పక్కాగా అమలయ్యేలా చూడాలని గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ విషయంలో అలసత్వానికి తావు లేకుండా సమర్థవం



తంగా విధులు నిర్వర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా లక్ష రూపాయల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని, రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో ఇందిరమ్మ లబ్దిదారులకు ఇప్పటికే రూ. 30 కోట్ల పైచిలుకు రుణ సదుపాయం అందించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. ఇంకనూ అవసరం అయిన వారికి రుణ వసతి సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం అందిస్తుండగా, ఉచిత ఇసుకను సమకూరుస్తున్నామని గుర్తు చేశారు. అయినప్పటికీ లబ్దిదారులు ఎవరైనా ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రాకపోతే, అలాంటి వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకుని లబ్దిదారుల జాబితా నుండి పేర్లను తొలగించాలని, వారి స్థానంలో అర్హత కలిగిన ఇతరులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నూటికి నూరు శాతం ఇందిరమ్మ ఇళ్ళ పనులు ప్రారంభం అయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ, ఇంటి నిర్మాణం చేపట్టేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన రెండు పడక గదుల ఇళ్ళను అర్హులైన వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓ ఆఫీసులో ప్రజాపాలన సేవా కేంద్రం కొనసాగుతున్న విషయం ప్రజలందరికి తెలిసేలా కార్యాలయం వద్ద ఫ్లెక్సిని ఏర్పాటు చేయించాలని సూచించారు. కాగా, ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, ఎరువుల నిల్వలను పరిశీలించారు. అక్కడికి వచ్చిన స్థానిక రైతులను పలుకరించి, ఎరువులు సరిపడా అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల పంపిణీ సంతృప్తికరంగా ఉందని, తమ అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉన్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లాలో ఎప్పుడు కూడా 11 వేల మెట్రిక్ టన్నుల వరకు ఎరువుల నిల్వలు మిగిలి ఉండగానే, కొత్తగా ఎరువుల స్టాక్ తెప్పించుకోవడం జరుగుతోందని అన్నారు. అన్ని ప్రాంతాలలో ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్న ఫలితంగా ఎక్కడ కూడా కొరత ఏర్పడలేదని, రైతులు కూడా ఒకేసారి కాకుండా తమ అవసరాలకు అనుగుణంగా ఎరువులను తీసుకువెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ వానాకాలం సీజన్ పంటకు సంబంధించి ఇప్పటికే రెండు దఫాలుగా ఎరువుల వాడకం పూర్తయ్యిందని, చివరిదైన మూడవ దఫా వినియోగం సజావుగా సాగుతోందని గుర్తు చేశారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# జనాలను దగా చేసే యాత్ర

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ నాంపల్లి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో నిజామాబాదు అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు... తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయాలనే వంచనతో కాంగ్రెస్ యాత్ర చేపట్టిందని అన్నారు. కాంగ్రెస్ చేపట్టిన జానహిత పాదయాత్రలో జనాలు కరువై జనరహిత పాదయాత్రగా మారిందని ఏద్దేవా చేసారు.గ్రామాలలో కాంగ్రెస్ ను ఎవరు నమ్మే పరిస్థితి లేక యాత్రకు డబ్బులు ఇచ్చి జనసమీకరణ చేసారని,స్వయంగా పీసీసీ అగ్రనాయకుడు డబ్బులు పంపినాము నియోజక వర్గలలో జనసమీకరణ చేయాలనీ ఆదేశించి యాత్రను అపహస్యం చేసారన్నారు. తెలంగాణ ప్రజలకు ఏమి ఓరగబెట్టారని కాంగ్రెస్ పాదయాత్ర చేస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలకు 2500,తులం బంగారం,చదువుకునే ఆడబిడ్డలకు స్కూటీలు,అవ్వ, తాతలకు 4 వేల పెన్షన్ ఇచ్చారని చేస్తున్నారా అని ప్రశ్నించారు. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు,నిరుద్యోగ భృతి, విద్య భరోసా 5 లక్షలు కల్పించారని చేస్తున్నారా,ఎవరి కోసం చేస్తున్నారు ప్రభుత్వం వల్ల ఏమి ఒరిగిందని చేస్తున్నారని మండిపడ్డారు.ఆరు గ్యారంటీలు,ఐదు డిక్లరేషన్లు, 420 హామీలలో అమలు చేసింది సూన్యం అని ఏ మొఖం పెట్టుకొని తిరుగుతున్నారో కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు.కేంద్ర



ప్రభుత్వం అధిక వాటతో ఇస్తున్న సన్నబియ్యం మేము ఇస్తున్నాం అని చెప్పడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లలో అధిక శాతం వాటా కూడా కేంద్రానిదే అని అన్నారు. సంవత్సరానికి 20 వేల కోట్ల చొప్పున లక్ష కోట్ల సంక్షేమ నిధి ఏమైంది అని ప్రశ్నించారు.మొదటి బడ్జెట్ లో వారికీ మొండి చేయి చూపెట్టారన్నారు. కులానికో కార్పొరేషన్ పెట్టి సంకలు గుద్దుకున్న కాంగ్రెస్ కార్పొరేషన్ ధ్వరా ఎంత మంది బీసీ బిడ్డలకు లబ్ది చేకూర్చారో సమాధానం చెప్పాలన్నారు.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఎంత మందికి అందించారని ప్రశ్నించారు. మండలానికో బీసీ గురుకులం అన్నారు దేవుడు ఎరుగు ఉన్న గురుకులాలలో విద్యార్థులు కల్తీ ఆహారంతో ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం నిద్ర మత్తులో ఉందని మండిపడ్డారు.6వేల కోట్ల ఫీ బకాయిల కారణంగా బీసీ బిడ్డలు ఇబ్బందులు పడుతు విద్యకు దూరం అయ్యే పరిస్థితి నేల్కొంటే ప్రభుత్వం ఎందుకు ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రివర్గంలో ఎంత మంది బీసీలకు సమూచిత న్యాయం ఎందుకు కల్పిస్తలేరని అన్నారు మంత్రివర్గంలో 42% బీసీలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.నిన్న కాకా మొన్న ప్రభుత్వం ప్రకటించిన RTI కమిషనర్లు ఐదుగురులో ఒక్క బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వలేదంటే బీసీ లపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో బీసీ మేధావులు ఆలోచన చేయాలన్నారు. ఏ స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ ఈ డ్రామాలు ఆడుతుందో తెలంగాణ సమాజం,బీసీ బిడ్డలు అన్ని గమనిస్తున్నారు వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీ బిడ్డలు ఏకం అయ్యి కాంగ్రెస్ ను బొంద పెట్టడం ఖాయం అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో కొత్తగా తేల్చింది ఏమి లేదన్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ రాజకీయ డ్రామాతో ఒకదానికొకటి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాయి అన్నారు.మోటార్లు వెయ్యి కోట్లకు వచ్చేవి రెండు వేల కోట్లు పెట్టి ఎలా కొనుగోలు చేసారన్నారు. కాళేశ్వరం అవినీతిపై బీఆర్ఎస్ నాయకులను ఎందుకు జైలుకు పంపడం లేదని అన్నారు.ప్రజలకు నిజాలు కావాలని కమీషన్ల డ్రామాలు వద్దని దమ్ముంటే కాళేశ్వరం కేసును సీబీఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాగర్ రాథోడ్ మాజీ ఎమ్మెల్యే,శ్రీకాంత్ కార్పొరేటర్,నిజామాబాదు బిజెపి నాయకులు లక్ష్మినారాయణ,ప్రభాకర్, పవన్,ఆనంద్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ కు పుష్ప గుచ్చం అందించిన ఎల్లారెడ్డి యువ నాయకుడు బబ్లు

**సూర్య ఎల్లారెడ్డి**

కామారెడ్డి లోని విజయలక్ష్మి గార్డెన్ లో వికలాంగుల మహా గర్జనకు బుధవారం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధినేత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ యువ నాయకుడు బబ్లు పూల బొకే ను సాధారణంగా వేదిక పైకి ఆహ్వానించారు, అనంతరం



శాలువాతో సన్మానం చేసి మందకృష్ణ మాదిగను ఉద్దేశించి మాట్లాడారు ,వర్గీకరణ ప్రదాత గౌ”పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ వల్లే ఈరోజు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడ్డ మహా నాయకుడు అని అన్నారు, యువ నాయకుడు బబ్లు వెంట ఎల్లారెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అవుట్సోర్సింగ్ ఉద్యోగులపై దాడి హేయమైన చర్య

**సూర్య- బిక్కనూర్**

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణంలో సోమవారం ఔట్సోర్సింగ్ ఉద్యోగి శ్రీనివాస్ రెడ్డి పై కొందరు దాడి చేయడం హేయమైన చర్య అని, తెలంగాణ యూనివర్సిటీ అవుట్సోర్సింగ్ యూనియన్ అధ్యక్షుడు



సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సౌత్ క్యాంపస్ హాస్టల్లో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, కొందరు విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంటే అక్కడ విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డి పై దాడి చేసి గాయపరిచారని, వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని కోరుతూ మంగళవారం సౌత్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 8 గంటల కు మించి ఉద్యోగాలు చేస్తున్నారని, కొందరు కావాలని కుట్రపూరితంగా దాడి చేసి గాయపరిచారని, అతని చికిత్సలకు అయ్యే ఖర్చును భరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ ప్రధాన కార్యదర్శి బికోజి, వైస్ ప్రెసిడెంట్ మధులిక, నరేష్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## సబ్ కలెక్టర్ ను సన్మానం

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**

ఆర్మూర్ సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అభిగ్యాన్ మాల్వియా ను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. టియు డబ్ల్యూజే, ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల చంద్రశేఖర్, జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు



బోడమీది నరేష్, గట్టాడి పవన్ తదితరు లు కలిసి పూలమా లలు శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలి కారు. ఆర్డీవో గా విధులు నిర్వర్తించిన రాజా గౌడ్ ను సైతం సన్మానించా రు. ఈ సందర్భంగా పొన్నాల చంద్రశేఖర్ మాట్లాడుతూ అధికారులు ఎల్లవే ళలా ప్రజలకు అందుబాటులో ఉండి తగిన సహాయ సహకారాలు అందిం చాలని కోరారు. ఆర్మూర్ ప్రాంతానికి ఒక ఐఏఎస్ అధికారి రావడం ఎం తో హర్షించదగ్గ విషయం అని అన్నారు. ఆర్మూర్ డివిజన్ ప్రాంత ప్రజల కు ఐఏఎస్ అధికారి రావడం వలన పనులు త్వరగా జరుగుతాయని పేర్కొన్నారు.

## వేల్పూర్ పాఠశాలకు సామాగ్రి వితరణ

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు పీపుల్స్ వారి యర్స్ &హెల్పింగ్ హ్యాండ్స్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఇజ్రా యిల్ లో ఉంటున్న వారి మిత్రబృ ందంలో ఒకరైన ప్రేమా నందం యొక్క



జన్మదినన్ని పురస్కరించుకొని పాఠశాలలో గల అవసరాన్ని గుర్తించి, పాఠశాలకు 40 మార్చ్ ఫాస్ట్ డ్రెస్సులు మరియు 35 గేమ్స్ డ్రెస్సులు ,ఒక సౌండ్ సిస్టం మొత్తము 70 వేల విలువ గల సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేశారు పిల్లలకు సరైన సమయంలో సామాగ్రి ని అందిం చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రులైన ఆర్మూర్ నిఖిల్ మరియు అంక్సాపూర్ నిఖిల్ అట్లాగే చిట్టిబాబు మొదలైన మిత్ర బృందము పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న ,ఏపీపీ చైర్మన్ హరిత, ఉపాధ్యాయ బృందము తదితరులు పాల్గొన్నారు.